2 లో..



మైనారిటీలు కాంగ్రెస్ పార్టీ వెంటే.!

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 15 ఫిబ్రవరి 2026 పేజీలు : 14



## కృష్ణమ్మ ఒడిలో దక్షిణ కాశీగా ఏలేశ్వర మల్లయ్య

వార్త 8లో

### కుటుంబ సమేతంగా సాగర్‌ను
# సందర్శించిన జిల్లా కలెక్టర్

- బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన కలెక్టర్
- మహాస్తూపంలో బుద్ధ జ్యోతులు వెలిగించిన కలెక్టర్ దంపతులు
- ఘనంగా సన్మానించిన బుధవారం అధికారులు

10



## బాల్యవివాహాలు లేని భారత్ కోసం అందరూ కృషి చేయాలి




బాల్యవివాహాల రహిత భారత్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడబ్ల్యుసి చైర్మన్ చింత కృష్ణయ్య అన్నారు. మిర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ పిఓ రేఖల మమత ఆదేశాలతో శనివారం అవంతిపురం జంగాల కాలనీలో, తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ మిర్యాలగూడలో అంకూర్ మీడియా ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత భారత్(బీవిఆర్బి) 100 రోజుల అవగాహన కార్యక్రమం నిర్యహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం అనగా తల్లి గర్భంలో శిశువు దశనుండి 18 సంవత్సరాలు నిండే వరకు అన్నారు. ఆ బాల్యంలో పిల్లలు అందరూ చదువుపైనే శ్రద్ధ చూపాలన్నారు

2

ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పదవి ఇస్తే సరే సరి... లేదంటే ఏకంగా ముఖ్యమంత్రినే అవుతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానాన్ని హెచ్చరించి మరో మారు సంచలనం రేకెత్తించారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని అటు కాంగ్రెస్ అధిష్టానాన్ని పలుమార్లు మంత్రి పదవి పై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శలు చేస్తూ సంచలన సృష్టిస్తూనే ఉన్నారు. తాజాగా మున్సిపల్ ఎన్నికల ఫలితాల ర్యాలీలో తన టార్గెట్ ముఖ్యమంత్రి పదవే అవుతుందని రాజగోపాల్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు రోజుల క్రితం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణ ఆలోచన లేదని, మరో 10 ఏళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని ప్రకటించిన విషయం తెలిసిందే.

2 లో..



### మంత్రి ఇవ్వకుంటే... టార్గెట్
# ముఖ్యమంత్రి పదవే

- లమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరిక
- పంచాయతీ మున్సిపల్ ఫలితాలతో పార్టీపై పట్టు సాధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మంత్రివర్గ విస్తరణ ఆలోచన లేదు.. మరో పదేళ్లు నేనే సీఎం అన్న రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
- రాజగోపాల్ రెడ్డి హెచ్చరికలు ఫలించేనా..! మంత్రి పదవి వరించేనా..! ?



# మంత్రి ఇవ్వకుంటే... టార్గెట్ ముఖ్యమంత్రి పదవే

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరిక

## పంచాయతీ మున్సిపల్ ఫలితాలతో పార్టీపై పట్టు సాధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## మంత్రివర్గ విస్తరణ ఆలోచన లేదు.. మరో పదేళ్లు నేనే సీఎం అన్న రేవంత్ రెడ్డి

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## రాజగోపాల్ రెడ్డి హెచ్చరికలు ఫలించేనా..! మంత్రి పదవి వరించేనా..! ?

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి) : ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పదవి ఇస్తే సరే సరి... లేదంటే ఏకంగా ముఖ్యమంత్రినే అవుతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానాన్ని హెచ్చరించి మరో మారు సంచలనం రేకెత్తించారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని అటు కాంగ్రెస్ అధిష్టానాన్ని పలుమార్లు మంత్రి పదవి పై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శలు చేస్తూ సంచలన సృష్టిస్తూనే ఉన్నారు. తాజాగా మున్సిపల్ ఎన్నికల ఫలితాల ర్యాలీలో తన టార్గెట్ ముఖ్యమంత్రి పదవే అవుతుందని రాజగోపాల్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు రోజుల క్రితం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణ ఆలోచన లేదని, మరో 10 ఏళు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మాటలకు ఆగ్రహం చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చండూర్ చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల విజయోత్సవ ర్యాలీలలో స్పందించారు. తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంత్రి పదవి ఇస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని రాజగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే ఇకముందు తన టార్గెట్ ముఖ్యమంత్రి పదవేనని హెచ్చరించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో మరో మారు సంచలనం గా మారాయి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన ఈ హెచ్చరికలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా లేక కాంగ్రెస్ అధిష్టానాన్నా అన్నది ప్రశ్నలుగా నే ఉన్నాయంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. గత సంవత్సర కాలంగా మంత్రి పదవి హామీని నిలబెట్టుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలు సందర్భాలలో బహిరంగంగా, విలేకరుల సమావేశాలలో డిమాండ్ చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. అవసరమైతే మరో మారు ఉప ఎన్నికకు సైతం సిద్ధమేనంటూ గతంలోనే హెచ్చరించారు. ముఖ్యమంత్రి పదవితో పాటు నిధులన్నీ కొడంగల్ కేనా అంటూ నిలదీశారు. అన్నదమ్ములు ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో పలు రకాల చర్చలకు దారి తీస్తున్నాయి.

### బిజెపి నుంచి కాంగ్రెస్ లో చేరినప్పుడు హామీ..

తెలంగాణ రాష్ట్రంలో 2023 చివరిలో జరిగిన సాధారణ ఎన్నికలకు ముందు బిజెపిలో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీలోకి అధిష్టానం ఆహ్వానించింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మంత్రి పదవిని ఇస్తామని హామీ ఇచ్చినట్లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేస్తూ వచ్చారు. ఇదే విషయాన్ని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సైతం బహిరంగంగానే ఒప్పుకున్నారు. కానీ ప్రభుత్వంలో ఇప్పటికే రాజగోపాల్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మంత్రిగా పనిచేస్తున్నారు. మంత్రివర్గ విస్తరణ కోసం అప్పట్లో ఆరు మంత్రి పదవులను ఖాళీగా ఉంచారు. ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సరాల తర్వాత ముగ్గురు మంత్రులను నూతనంగా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా మైనార్టీ కోటాలో అజారుద్దీన్ ను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఇప్పటికీ మరో రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం మంత్రివర్గ విస్తరణ చేస్తారని ఆ సమయంలో నైనా మంత్రి పదవి వస్తుందని ఆశతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎదురుచూస్తూ వస్తున్నారు. కానీ రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో మంత్రివర్గ విస్తరణ అనే ఆలోచన లేదని ప్రకటించారు. మరో 10 ఏళ్లపాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని వ్యాఖ్యలు చేసిన మరుసటిరోజే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ఫలితాల విజయోత్సవ ర్యాలీలో స్పందించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేదంటే ఇక తర టార్గెట్ ముఖ్య మంత్రి పదవేనని ప్రకటించారు.

### ప్రభుత్వం, పార్టీపై పట్టు సాధించిన సీఎం రేవంత్

గత రెండేళ్లుగా తెలంగాణ ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి పంచాయతీ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలతో ప్రభుత్వం పై పార్టీపై మరింత పట్టు ను సాధించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలలో మాత్రమే అధికారంలో ఉన్నది. మరికొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ మిత్రపక్షాలు అధికారంలో ఉన్నాయి. ఈ తరుణంలో తెలంగాణలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిష్టానం పై ప్రభుత్వం పై పట్టు సాధి ంచడానికి గత రెండేళ్లుగా అహర్నిశలు కృషి చేస్తూ వస్తున్నారు. ఈ దశలో జరిగిన పంచాయతీ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల విజయంతో అధిష్టానం వద్ద తన మాటకు మరింత విలువను పెంచుకున్నారు. తన మాటకు ఎదురు ఉండకూడదని చేసిన ప్రయత్నాలు పలిచ్చినట్టుగా తెలుస్తుంది. ఈ సమయంలో మంత్రివర్గ విస్తరణ చేయడం అందులో రేవంత్ రెడ్డికే కాంగ్రెస్ అధిష్టానం అప్పగించినట్లుగా ప్రచారం జరుగుతుంది. ఈ సమయంలో మంత్రివర్గ విస్తరణ చేయడం, తనకు కొరకరాని కొయ్యగా మారిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మంత్రి వర్గంలోకి తీసుకోవడం జరుగుతుందా అన్నది ప్రస్తుతం చర్చనీయంగా మారింది. మరి మంత్రి పదవి రాక పోతే ఏకంగా ముఖ్యమంత్రినే అవుతానని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హెచ్చరికలు సైతం చర్చనీయాంశంగానే మారిపోయాయి. వీటిలో ఏ అంశమైనా కాంగ్రెస్ అధిష్టానం పరిష్కరిస్తుందా లేదా అన్నది తేలాల్సి ఉంది.



# మైనారిటీ లు కాంగ్రెస్ పార్టీ వెంటే.!

**– ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**

**హాలియా,ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ ప్రజా పాలనకు ఆమోదముద్ర అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీలో ఎనిమిదవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గౌహర్ జబీన్ మజహర్ ను కాంగ్రెస్ పార్టీ బలపరిచి గెలిపినందుకు హాలియా పట్టణం ముస్లిం మైనార్టీలు శనివారం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి ధన్యవాదములు తెలిపారు. మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ప్రజా ప్రభుత్వంపై ఉన్న తిరుగులేని విశ్వాసానికి మున్సిపల్ ఎన్నికలే నిదర్శనమని కొనియాడారు.ఈ ప్రజా తీర్పు ఓ చెంప దెబ్బ అన్నారు. కార్యక్రమంలో షేక్ ఫక్రుద్దీన్,షేక్ అజీమ్,జానిమియా,షేక్ అన్వరుద్దీన్,మహమ్మద్ హామీద్,రషీద్,షేక్ నసీరుద్దీన్, ముక్తార్,షకీల్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు లేని భారత్ కోసం అందరూ కృషి చేయాలి

**– సిడబ్ల్యుసి చైర్మన్ చింత కృష్ణయ్య**

**ఐసీడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం**

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి ) :**

బాల్యవివాహాల రహిత భారత్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడబ్ల్యుసి చైర్మన్ చింత కృష్ణయ్య అన్నారు. మిర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ పిఓ రేఖల మమత ఆదేశాలతో శనివారం అవంతిపురం జంగాల కాలనీలో, తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ మిర్యాలగూడలో అంకూర్ మీడియా ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత భారత్(బీవిఆర్బి) 100 రోజుల అవగాహన కార్యక్రమంనిర్యహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం అనగా తల్లి గర్భంలో శిశువు దశనుండి 18 సంవత్సరాలు నిండే వరకు అన్నారు. ఆ బాల్యంలో పిల్లలు అందరూ చదువుపైనే శ్రద్ధ చూపాలన్నారు.బాల్యవివాహలను అరికట్టాలంటే ఒకే ఒక్క ఆయుధం చదువేనని ఆడపిల్లలుఅన్నిరంగాలలో ముందుండాలంటే




చదువును మధ్యలో ఆపివేయొద్దన్నారు. ఎక్కడైనా ఎవరికైనా బాల్యవివాహాలు జరిపిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 1098కు సమాచారం అందించాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మైనారిటీ స్కూల్ ప్రిన్సిపల్ అరుణకుమారి, అంకుర్ మీడియా కోఆర్డినేటర్ గౌరీ శంకర్,ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లీగల్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకన్న,అవంతిపురం సర్పంచ్ వల్దాసు సుజాత సురేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ నాగమణి, రాధిక,హెచ్ఎబి మహిళా శక్తి సాధికారత శ్రీదేవి,యువశక్తి యువజన సంఘం ఎన్జీఓ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, ఐసిపిఎస్ రమణి,అంగన్వాడీ టీచర్స్ సువర్ణ,వసుమతి అంజలి దేవి, సుజిత మైనారిటీ స్కూల్ విద్యార్థినిలు పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పరిశ్రమలో అగ్నిప్రమాదం... భూకంపం వచ్చినట్టుగా గ్రామస్తుల్లో భయం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**

మండలంలోని జిబ్లాక్ పల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న బృందావన్ కంపెనీలో శుక్రవారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కంపెనీ రియాక్టర్లు ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పెద్ద శబ్దం వినిపించిందని, భూకంపం వచ్చినట్టుగా నేల కంపించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో భయాందోళనకు గురైన గ్రామస్తులు ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. రాత్రి వేళ జరిగిన ఈ సంఘటనతో చిన్నారులు, వృద్ధులు తీవ్రంగా భయపడినట్లు సమాచారం. అయితే గ్రామస్తులు పరిశ్రమల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. నివాస ప్రాంతాల మధ్యలో ఉన్న పరిశ్రమలను ప్రజలకు దూరంగా ఉన్న ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. జిబ్లాక్ పల్లి గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ ఆర్ల కావ్య వెంకటేశం మాట్లాడుతూ, "గ్రామ ప్రజల ప్రాణ భద్రత ముఖ్యమని, ప్రమాదకర పరిశ్రమలను ఖమ్మం ప్రాంతంలోని దట్టమైన అడవి ప్రాంతం వంటి ప్రజలకు దూర ప్రాంతాలకు తరలించాలని" ప్రభుత్వాన్ని కోరారు.



# జీనియస్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**భువనగిరి,ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి**

)పట్టణంలోని జీనియస్ పాఠశాలలో,శనివారం యూకేజీ విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి,ముఖ్య అతిథులుగా జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డా,బి,సూర్యనారాయణ రెడ్డి చైర్మన్,పడాల శ్రీనివాస్ డైరెక్టర్ తోట శ్రీధర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులకు పట్టాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు మా ఉపాధ్యాయులు నూతన విద్యా,విధానంతో పాఠాలు బోధిస్తున్నామని అన్నారు. మరియు అన్ని రంగాలలో విద్యార్థులు,రాణించడానికి వారిని ప్రోత్సహిస్తూ వారిలో నైపుణ్యాన్ని పెంపొందిస్తు న్నామని అన్నారు. యూకేజీ విద్యార్థులకు ఇలాంటి గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతో అనుభూతిని పొందుతా రని అన్నారు. అదేవిధంగా చైర్మన్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ,విద్యార్థులకు కావలసిన అన్ని వసతులతో పాటు,వనరులను సమకూర్చి విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా విశాలమైన తరగతి గదులు క్రీడాస్థలాలు ఏర్పాటు చేసి విద్యార్థులను అన్ని రంగాలలో ముందు,ఉంచడానికి మా యాజమాన్యం ఎప్పుడు ముందుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తోట శ్రీధర్ ప్రిన్సిపల్ బి,స్వర్ణలత ఏవో,జి,రవి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు




# 5వ వార్డులో కందుల చంద్రశేఖర్ ఘనవిజయం

**వెన్నంటి నిలిచిన వనపర్తి లక్ష్మీనారాయణ**

**కందుల చంద్రశేఖర్ గెలుపులో సతీమణి జ్యోతి 'శక్తి':**

**కోదాడ రూరల్, ఫిబ్రవరి14( ప్రజా జ్యోతి )**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కోదాడ మున్సిపాలిటీ 5వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన కందుల చంద్రశేఖర్ భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించారు. ఈ విజయం వెనుక పార్టీ సీనియర్ నాయకులు, వ్యూహకర్త వనపర్తి లక్ష్మీనారాయణ అలుపెరగని కృషి, సహకారం ఎంతో ఉందని స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వ్యూహాత్మక ప్రచారమే గెలుపుకు నాంది,ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి వార్డులో పక్కా వ్యూహంతో ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లడంలో



లక్ష్మీనారాయణ గారు కీలక పాత్ర పోషించారు. ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, అభ్యర్థి కందుల చంద్రశేఖర్ గెలుపు ఆవశ్యకతను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. వార్డులోని ప్రతి గల్లీలో పర్యటించి, స్థానిక సమస్యల పరిష్కారానికి భరోసా కల్పిస్తూ ఓటర్లను మమేకం చేశారు. కార్యకర్తలను సమన్వయం చేస్తూ, వారిలో ఎప్పటికప్పుడు ధైర్యాన్ని నింపుతూ లక్ష్మీనారాయణ చేసిన మార్గదర్శకత్వం ఈ విజయానికి బలమైన పునాది వేసింది. ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టు తగ్గకుండా ఆయన చేసిన పోరాటం అభినందనీయమని కందుల చంద్రశేఖర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు:**

ఈ ఘనవిజయం సాధించినందుకు వార్డు ప్రజలకు కందుల చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలుపుతూ, వనపర్తి లక్ష్మీనారాయణ సహకారంతో వార్డును అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకుల అనుభవం, యువ నాయకత్వం కలయికతో 5వ వార్డును అభివృద్ధి పథంలో



నడిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

**మహిళా శక్తిగా జ్యోతి ప్రచారం:**

కోదాడ మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్‌గా కందుల చంద్రశేఖర్ ఘనవిజయం సాధించడం పట్ల వార్డు ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విజయం వెనుక ఆయన భార్య కందుల జ్యోతి చేసిన క్షేత్రస్థాయి ప్రచారం, మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ అండదండలు ప్రధాన కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో కందుల జ్యోతి గారు మహిళా ఓటర్లను విశేషంగా ఆకట్టుకున్నారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్ళి, మహిళలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన విజయం పట్ల కందుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. "ఈ విజయం 5వ వార్డు ప్రజలది. నా గెలుపు కోసం రాత్రింబవళ్లు శ్రమించిన నా భార్య జ్యోతికి, మరియు నన్ను వెన్నుతట్టి ప్రోత్సహించిన పెద్దలు వనపర్తి లక్ష్మీనారాయణ కి ఈ విజయాన్ని అంకితం చేస్తున్నాను" అని తెలిపారు. సీనియర్ నాయకుల సలహాలతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటాం..!

## ఓటమి చెందిన అభ్యర్థు లకు యువనేత సిద్ధార్థ భరోసా

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి ):**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన బీఆర్ఎస్ అభ్యర్థులను యువనేత నల్లమోతు సిద్ధార్థ శనివారం పరామర్శిం చారు. శుక్రవారంవెలువడిన ఫలితాల్లో గెలుపు ముంగిట ఆగిపోయిన అభ్యర్థుల నివాసాలకు ఆయన స్వయంగా వెళ్లి, వారిలో ధైర్యం నింపారు. అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటము లు సహజమని,కేవలం ఒక ఓటమితో కుంగిపో వద్దని అభ్యర్థులకు సూచించారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పనిచేసే తత్వం బీఆర్ఎస్ కార్యకర్తలలోనే ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పై మరింత ఉధృతంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఎన్నికలఫలితాలు మనకు అనుకూలం గా రానంత మాత్రాన మనం చేసిన సేవ వృధా పోదని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వారి నమ్మకాన్ని మళ్ళీ గెలుచుకుందామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, బైరం సంపత్, పల్నాటి జానకి రెడ్డి, అంజి, బూర సైదులు, క్రాంతి, తుమ్మల ఫణి కుమార్, ఎం.డి షోయబ్, కాతోజు వినోద్ కుమార్, రమావత్ వినోద్ నాయక్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



# నడకతో క్యాన్సర్ దూరం

## - సామాజికవేత్త సైదానాయక్ భార్య జ్ఞాపకార్థం సూర్యాపేట వరకు పాదయాత్ర



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి ):**

ఆరోగ్యానికి నడక చాలా ముఖ్యమని, నడకతో క్యాన్సర్ వచ్చే అవకాశం దూరమవుతుందని ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం మిర్యాలగూడ నుండి సూర్యాపేట వరకు పాదయాత్ర చేపట్టారు సామాజికవేత్త ధనావత్ సైదా నాయక్. ప్రేమించి పెళ్ళి చేసుకొని ఆదర్శ దంపతులుగా ఉంటున్న వారిపై విధి కన్నేసింది. కొంత కాలం అనంతరం వచ్చిన క్యాన్సర్ వ్యాధితో పోరాడి మృత్యువాత పడిన ప్రియురాలైన ఇల్లాలు రూప జ్ఞాపకాల్లో జీవిస్తూ క్యాన్సర్ బారిన పడకుండా చేపట్టాల్సిన ఆరోగ్య సూత్రాలపై అందరికీ అవగాహన కల్పిస్తూ ఉన్నారు సైదా నాయక్.వాలంటైన్స్ డే సందర్భంగా శనివారం సైదా నాయక్ సతీమణి రూప జ్ఞాపకార్థం పాదయాత్రనుప్రారంభించి మాట్లాడారు.అందరూ ఆరోగ్యంగా ఉండాలని అందుకోసం నిత్యం ఒక్క గంట సేపు నడక చేపట్టలని కోరారు. ఆరోగ్యం సుఖప్రదంగా వుండాలంటే నడక శ్రీరామ రక్ష అన్నారు. ఆరోగ్యం కాపాడుకునే ప్రయత్నంలో కఠిన నిర్ణయాలు అవసరము అని చెప్పారు.అనంతరం మిర్యాలగూడ నుండి సూర్యాపేట జిల్లా కేంద్రం వరకు పాదయాత్ర చేపట్టారు.ఈకార్యక్రమంలో జానకిరామ్ చౌదరి, మడుపు శ్రీనివాస్, దనవత్ రాంబాబు నాయక్, దానవాత్ గగన్ కేతేపల్లి కళ్యాణ్, మడుపు సూరయ్య, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి తరంగాల్లో రంజితంగా రాజగోపాల స్వామి విమాన రథోత్సవం



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ఇంద్రియాల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ గోదా సమేత రాజగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని శనివారం ఉదయం విమాన రథోత్సవాన్ని గ్రామ పుర వీధుల గుండా అట్టహాసంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాల ప్రోగింపు, మహిళల ఆటపాటలు, భజన కీర్తనల మధ్య స్వామివారి విహారం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. భక్తి పారవశ్యంతో సాగిన విమాన రథోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతల రామకృష్ణ, గ్రామ సర్పంచ్ ధీరవత్ వెంకటేష్, ఉప సర్పంచ్ రెవెల్లి అశోక్, ఆలయ పూజారి గిరిధర్ చార్యులు, మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, కమిటీ ఉపాధ్యక్షులు పావిరాల దయాకర్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# మహేందర్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు

## బిఆర్ఎస్ బిజెపి పార్టీలు లోపాయకర ఒప్పందం

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,



**ఆలేరు ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**

మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడకుండా బిఆర్ఎస్ బిజెపి పార్టీ లోపాయకర ఒప్పందం చేసుకున్నాయి అది చాలాకా కులాల పేరుతో మతాల పేరుతో మహేందర్ రెడ్డి రెచ్చకొడుతున్నాడని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెచ్చరించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఇందిరా భవనంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మరింత చేరువైందన్నారు. జిల్లాలో అన్ని చైర్మన్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జిల్లాలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న విషయం గుర్తు చేశారు. రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూడా ఇది పునరుతం అవుతుందన్నారు. సామాజిక పొందుకలో కొందరి సీట్లు రానివారు ఆధ్వర్యంలో పడవలసిన పని లేదన్నారు. మార్కెట్ కమిటీ పిఎసిఎస్ కార్పొరేషన్లలో నామినేట్ పోస్టుల్లో వారికి అవకాశం కల్పిస్తామన్నారు. ఆలేరులో 54 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీ వైపు వస్తే బీఆర్ఎస్ కు కేవలం 34 శాతం వచ్చాయన్నారు. 10% ఓట్లు బిజెపికి పడ్డాయి అన్నారు. ఈరోజు శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీ చాలా ముందున్న విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమాలు సంక్షేమ పథకాల వల్ల ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా ప్రజల మందనలు పొందుతున్నారన్నారు. ఆలేరులో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు మాజీ ఎమ్మెల్యేలు సునీత మహేందర్ రెడ్డి, బిక్షమయ్య గౌడ్, కల్లూరు రామచంద్రారెడ్డి ఎన్ని కుయుక్తులు వచ్చినా ప్రజలు మూడు సీట్లకు పరిమితం చేశారన్నారు. యాదగిరిగుట్ట ఆలేరు మున్సిపాలిటీలో కేవలం నాలుగు స్థానాలకు నీ పార్టీని పరిమితం చేశావెందుకు అని ప్రశ్నించారు. కమ్యూనిస్టులు కాంగ్రెస్ ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లి 16 స్థానాలు కైవాసం చేసుకుందన్నారు. బిజెపికి అవయవ దానం చేసి నాలుగు స్థానాలు గెలిపించారాన్నారు. ధైర్యం ఉంటే బిజెపి బిఆర్ఎస్ కలిసి పోటీ చేయొచ్చు కదా అని ఎద్దేవా చేశారు. రెండు మున్సిపాలిటీలో 24 స్థానాల్లో 67% కౌన్సిలర్లుగా కాంగ్రెస్ వైపు నుండి గెలిస్తే బిజెపి బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకొని 33 శాతానికి కౌన్సిలర్గా 8 సీట్లకు పరిమితమయ్యారన్నారు. కుల రాజకీయాలు మత రాజకీయాలు మహేందర్ రెడ్డి మానుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి,టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్, మహిళా అధ్యక్షురాలు దీప, మాజీ మండల మహిళా అధ్యక్షురాలు సిద్ధి లక్ష్మి, ఇక్బాల్,చెక్క వెంకటేష్, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిలకు పెన్షన్ ఏర్పాటు చేయాలి

**ఆత్మకూర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సంస్థల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఐదు సంవత్సరాలు పాలన సాగించి గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేసిన మాజీ ప్రజా ప్రతినిధులు పదవీ విరమణ అనంతరం కూడా తమ ప్రాంతాల అభివృద్ధికే సేవలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే వారిలో ఎక్కువ శాతం మంది ప్రస్తుతం ఆర్థికంగా బీద పరిస్థితుల్లో జీవిస్తున్నారని తెలిపారు. జిల్లా పరిషత్ అధ్యక్షులకు రాష్ట్ర మంత్రివర్గ స్థాయి హోదా ఉన్నప్పటికీ పెన్షన్ సౌకర్యం లేకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధులందరికీ పెన్షన్ ఏర్పాటు చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ప్రతికంఠం హేమలత రాజు, మాజీ సర్పంచ్‌లు ఎరుకల స్వామి, బి. లక్ష్మమ్మ, జోగు పిచ్చమ్మ, యాస బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 18వ వార్డులో 'సుబ్బారావు' ప్రభంజనం..

పార్టీల జెండాలు పక్కన పెట్టి పట్టం కట్టిన ప్రజలు!

సిట్టింగ్ స్థానంలో టికెట్ నిరాకరించినా తగ్గని 'కర్రి' వేగం

స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి రికార్డు విజయం

స్నేహితులు, అభిమానులే సైన్యంగా సాగిన పోరు

నమ్మకానికి నిలువుటద్దం..

ఈ గెలుపు మా వార్డు ప్రజలకే అంకితం:

కర్రి సుబ్బారావు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 14( ప్రజాజ్యోతి)

కోదాడ మున్సిపాలిటీ రాజకీయాల్లో 18వ వార్డు ఫలితం ఒక చారిత్రాత్మక మలుపుగా నిలిచింది. పార్టీ గుర్తు కంటే ప్రజలతో ఉన్న అనుబంధమే గొప్పదని, నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకుడిని ఎవరూ ఓడించలేరని స్వతంత్ర అభ్యర్థి కర్రి సుబ్బారావు నిరూపించారు. సిట్టింగ్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించినప్పటికీ, ప్రజల కోరిక మేరకు స్వతంత్రుడిగా బరిలోకి దిగిన ఆయన ఘనవిజయం సాధించి ప్రత్యర్థులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు.

అభిమానమే అండగా..

స్నేహితులే బలంగా:

గత ఐదేళ్లుగా 18వ వార్డు కౌన్సిలర్‌గా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న కర్రి సుబ్బారావుకు, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బి-ఫారమ్ నిరాకరించింది. అయితే, పార్టీ నిర్ణయంతో సంబంధం లేకుండా వార్డు ప్రజలు, ఆయన అభిమానులు సుబ్బారావును పోటీ చేయాల్సిందిగా ఒత్తిడి తెచ్చారు. పార్టీ అండ లేకపోయినా, తన స్నేహితులే ఒక సైన్యంగా మారి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎక్కడా వెనకడుగు వేయకుండా గల్లీ గల్లీలో తిరుగుతూ ఆయన చేసిన అభివృద్ధి పనులను వివరించారు.వార్డులో గతంలో ఆయన చేసిన మౌలిక సదుపాయాల కల్పన, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు ఆయనకు శ్రీరామరక్షగా నిలిచాయి. పార్టీల జెండాల కంటే అభివృద్ధి చేసే వ్యక్తికే ఓటు వేస్తామని 18వ వార్డు ఓటర్లు ఏకపక్షంగా తీర్పునిచ్చారు. ఫలితంగా భారీ మెజారిటీతో సుబ్బారావు విజయం ఖరారైంది.

ప్రజల గుండెల్లో నాకు స్థానం ఉంది కర్రి సుబ్బారావు:

విజయం అనంతరం కర్రి సుబ్బారావు భావోద్వేగానికి గురయ్యారు. ఆయన మాట్లాడుతూ.. "ఈ విజయం నాది కాదు, నన్ను గుండెల్లో పెట్టుకున్న నా 18వ వార్డు ప్రజలది. పార్టీ టికెట్ ఇవ్వకపోయినా నేను అధైర్యపడలేదు, ఎందుకంటే నా వెనుక నా స్నేహితులు, ప్రాణమిచ్చే అభిమానులు ఉన్నారు. పదవుల కోసం కాకుండా, ప్రజల సేవ కోసం పుట్టిన వాడిని అని ఈ తీర్పు రుజువు చేసింది. మున్సిపాలిటీలో 18వ వార్డును నెంబర్ వన్ స్థానంలో నిలబెడతాను" అని అన్నారు.

విజయోత్సవంలో పాల్గొన్న అభిమానులు, స్నేహితులు సుబ్బారావును భుజాలపై ఎత్తుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కోదాడ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సంచలన విజయం ఇప్పుడు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.



# డాక్టర్ మహానంద చౌదరి ఔదార్యం

## రంజాన్ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి ):



మిర్యాలగూడ పట్టణానికి చెందిన కృష్ణ సాయి హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ మహానంద చౌదరి ఔదార్యం స్ఫూర్తిదాయకం, అభినందనీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ పేర్కొన్నారు.వచ్చేవారం నుంచి రంజాన్ ఉపవాసదీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ మహానంద చౌదరి ముందుకొచ్చారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో హమీద్ షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేస్తున్న డాక్టర్ మహానంద చౌదరీ సేవలు అద్వితీయమని హమీద్ షేక్ అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, ప్రతీ ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను,వహీద్, నర్సింహ, జయేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

ఆలేరు ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన కస్తూరి ఎల్లమ్మ ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శనివారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారునంది భాస్కర్ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, సర్పంచ్ సుధారాణి, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచి శంకరయ్య, కొల్లూరు గ్రామ ఉపసర్పంచ్ గాజుల దశరథ, మండల అధ్యక్షురాలు దీప, వార్డు సభ్యులు మస్తాన్, యాదగిరి ,మల్లేష్, బాలరాజు ,సుధాకర్, ఇమ్రాన్ ,అర్జున్, కరుణాకర్ లక్ష్మయ్య ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత:-మేడి హరికృష్ణ

ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక చైర్మన్



నార్కట్ పల్లి, ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి ): మండలంలోని గోపలాయపల్లి గ్రామానికి చెందిన బైరబోయిన ఆంజనేయులు ఇటీవల అకాల మరణం చెందడంతో శనివారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సంస్థ తరపున 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపత్కాలంలో ఉన్న ప్రజలకు తోడుగా ఉండటం ఆసరా సంస్థ లక్ష్యమని అన్నారు..

# మోత్కూర్ 10వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి నల్ల మధు విజయం

మోత్కూర్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ 10వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి నల్ల మధు విజయం సాధించారు. జరిగిన కౌన్సిలర్ ఎన్నికల్లో ఆయన మొత్తం 548 ఓట్లు సాధించి, కాంగ్రెస్ అభ్యర్థి పొందిన 495 ఓట్లపై 53 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ వార్డులో మొత్తం 1066 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ప్రారంభం నుంచే ఉత్కంఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్‌లోనూ హోరాహోరీ పోటీ కనిపించింది. చివరకు 53 ఓట్ల తేడాతో నల్ల మధు విజయం ఖరారైంది. విజయం అనంతరం నల్ల మధు మాట్లాడుతూ, నాయకుడిగా కాదు, సేవకుడిగా ప్రజలకు సేవ చేస్తాను. వార్డు అభివృద్ధే నా లక్ష్యం అని అన్నారు. తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి ఓటరికి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు ఆయన గెలుపుతో ఆనందం వ్యక్తం చేస్తూ పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. వార్డు అభివృద్ధికి కృషి చేసి ప్రజల ఆశలను నెరవేర్చాలని స్థానికులు ఆకాంక్షించారు.



# సాయం చేయమంటే డబ్బు కాజేశాడు

**ఆలేరు ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**

ఏటీఎంలో పిన్ జనరేటర్ చేయమని సహాయం అడిగినందుకు దుండగుడు ఏకంగా 4.5 లక్షలు కాజేశాడు అన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నాంచారి పేట గ్రామానికి చెందిన మొగిలి పాక యాదయ్య అనే వృద్ధుడు తన తండ్రి భూమి నీ అమ్మేశాడు. అమ్మగా వచ్చిన డబ్బు 4.5 లక్షల ను ఆలేరు స్టేట్ బ్యాంకులో తన కూతురు స్వరూప ఉమ్మడి ఖాతాలో జమ చేశారు. దీనిపై వచ్చిన వడ్డీతో తన అవసరాలను తీర్చుకుంటున్నాడు. సెప్టెంబర్ నెలలో ఏటీఎం కార్డు జారి కావడంతో పిన్ను జనరేటర్ చేసుకోవడానికి భువనగిరిలో పాత బస్టాండు సమీపంలో ఎస్బిఐ ఏటీఎం కు వచ్చారు. కూతురికి పిన్ను జనరేటర్ ఎలా చేయాలో తెలువకపోవడంతో అదే సమయంలో ఏటీఎంలోకి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి నీ సహాయం అడిగాడు. ఆ దుండగుడు పిన్ను జనరేటర్ చేస్తున్న యాదయ్య




ఖాతాలోని డబ్బులు చూసి తన దగ్గరున్న ఏటీఎం కార్డును మార్చి యాదయ్య కార్డును తీసుకెళ్లాడు. ఆ తరువాత రోజు పదివేల రూపాయలు చొప్పున నగదు విత్ డ్రా చేసి మొత్తం నాలుగు లక్షల 51 వెయ్యి దోచేశాడు. తనకు వచ్చే పెన్షన్ జమ అయిందేమో చూద్దామని ఏటీఎం కార్డు చూస్తే అది యాదయ్యది కాకుండా మరొకరి పేరుతో ఉండడంతో షాక్ అయ్యారు. వెంటనే చాడ గ్రామం నుంచి ఆలేరు ఎస్బిఐ బ్యాంకుకు వచ్చి పాస్ బుక్ తో బ్యాలెన్స్ చెక్ చేయగా ఖాతాలో కేవలం 174 రూపాయలు మాత్రమే ఉన్నాయని తెలిసి మరింత షా కు గురయ్యారు. తాను చేసేది ఏమీ లేక ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు జరిగిందంతా చెప్పడంతో పోలీసులకు విషయం చెప్పి నిందితుడిని త్వరగా పట్టుకోవాలని ఆదేశాలిచ్చారు. అదేవిధంగా బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు

## మోత్కూరు మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు



**మోత్కూరు ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కౌన్సిలర్లకు పట్టణ ప్రజల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని బాధ్యతలు చేపట్టిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కొందరు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తరఫున గెలుపొందగా, మరికొందరు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (కాంగ్రెస్) పార్టీ నుంచి విజయం సాధించారు. పార్టీలు వేర్వేరు అయినా, లక్ష్యం మాత్రం ఒక్కటే--- మోత్కూరు అభివృద్ధి. ప్రజల ఆశయాలను నెరవేర్చడం, తారతమ్యాలు లేకుండా సేవలు అందించడం, మౌలిక వసతుల అభివృద్ధి, శుభ్రత, తాగునీరు, వీధి దీపాలు, రోడ్లు వంటి సమస్యలను పరిష్కరించడం కొత్త కౌన్సిలర్ల ముందున్న ప్రధాన బాధ్యతలుగా నిలుస్తున్నాయి. పార్టీకి అతీతంగా, రాజకీయ భేదాభిప్రాయాలు పక్కనబెట్టి, సమన్వయంతో ముందుకు సాగితేనే పట్టణానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది.

ఎన్నికలలో గెలుపు-ఓటములు సహజమే. గెలిస్తే చరిత్ర... ఓడితే అనుభవం అనే సూక్తిని ప్రతి నాయకుడు గ్రహించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే శిరోధార్యం. మరొకసారి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మోత్కూరు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి గ్రామీణ కబడ్డీ క్రీడలను ప్రారంభించిన బైరెడ్డి సత్యనారాయణరెడ్డి

**అడ్డగూడూరు ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో రాష్ట్రస్థాయి గ్రామీణ కబడ్డీ క్రీడలను శనివారం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కబడ్డీ క్రీడలను ముఖ్యఅతిథిగా బైరెడ్డి సత్యనారాయణరెడ్డి హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా బైరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం, స్నేహభావం ఐక్యతకు మారుపేరని ఆయన అన్నారు యువత మాదక ద్రావ్యాలు మరిచి క్రీడల వైపు మొగ్గ చూపడం వలన శరీర దృఢత్వం, గ్రామాలలో ఐక్యత పెంపునుతుందని అన్నారు ఈనెల 14 నుండి 17వ తారీకు వరకు అడ్డగూడూరు మండల కేంద్రంలో క్రీడలు నిర్వహించబడతాయని క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని కబడ్డీ క్రీడలను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పవన్ సాయి హాస్పిటల్ అధినేత ఆలేటి



శ్రీనివాస్ గౌడ్,టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు బాలెంల సైదులు, మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కేసారపు శ్రీనివాసరెడ్డి , బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, కంచన పెల్లి సర్పంచ్ చేడే అంబేద్కర్, బొమ్మగాని సైదులు గౌడ్, పూజారి నరసయ్య గౌడ్, మంటిపెల్లి గంగయ్య,వార్డ్ నెంబర్స్ పూలపల్లి రాజశేఖర్ రెడ్డి, బాలెంల సురేష్, బీసీ సెల్ అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, చేడే మహేందర్,జిల్లా ఆంజనేయులు, తుప్పతి నరేష్, క్రీడల నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం హాస్టల్ లో పేరెంట్స్ డ టీచర్స్ కమిటీ సమావేశం

**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి ):**

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం సమీపంలో నకరేకల్ ఎస్సీ గురుకులం హాస్టల్ లో తల్లిదండ్రుల కమిటీ సమావేశం గురుకులం కార్యదర్శి ఆదిత్య కృష్ణ ఆధ్వర్యంలోప్రతినెల రెండవ శనివారం గురుకులం హాస్టల్లోనాగరాజు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో మెరుగైన వసతులు కల్పించాలని టీచర్లు సరైన సమయానికి రావాలని భోజన వసతులు మెను పాటించాలని అలాగే చదువు విషయంలో అదనపు సమయం పిల్లలు చదువులో మెరుగుపరచాలని అలాగే క్రీడలలో రాణించాలని ఆయన కోరారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ నర్సింగరావు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలకు సరైన మార్గంలో నడిచే పిల్లలకు చదువు విషయంలో సహకరిస్తామని తెలిపారు పిల్లలు చక్కటి విద్యాబుద్ధులు నేర్చుకొని భావి భవిష్యత్తును కాపాడాలని అందుకు తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమైందని అలాగే ఉపాధ్యాయుని పాత్ర కూడా అంతే విలువని ఆయన కొనియాడారు. సమావేశంలో తల్లిదండ్రుల కమిటీ విద్యా శ్రీ కోశాధికారి మర్రి రమేష్, కమిటీ సభ్యులు రేకల భిక్షం, దశరథ,సైదులు, టీచర్లు వైస్ ప్రిన్సిపల్ శశిధర్,సుధాకర్,భద్రయ్య, ఫిరోజ్ ఖాన్, కొంగరి వెంకటేశ్వర్లు, మహేష్ పాల్గొన్నారు



## మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

### - శివరాత్రి ఉత్సవాలకు పేరూరు ముస్తాబు..

**హాలియా,ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి)**

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పేరూరు గ్రామం ముస్తాబయింది..ఈనెల 15 నుంచి 18 వరకు నాలుగు రోజులపాటు జరిగే జాతర కోసం దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.కాగా పాలక వర్గం శనివారం మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఆదివారం బ్రహ్మోత్సవాలు,సోమవారం ఉదయం శివ పార్వతుల కళ్యాణం,మంగళవారం ఆర్హెస్ట్రా, మహా అన్నదాన,పూర్ణాహుతి అగ్నిగుండాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి తెలిపారు. నేటి నుంచి 17 తేదీ వరకు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు16,17 తేదీల్లో జిల్లా గ్రామీణ స్థాయి మహిళ కోలాటం పోటీలు,17 న ముగ్గుల పోటీలను నిర్వహించనున్నారు.



# ముత్యాలు ను సన్మానించిన బాల్య స్నేహితులు



హాలియా,ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి)

తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో హాలియా పట్టణంలోని 9వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన చెరుపల్లి ముత్యాలు ను తన బాల్య స్నేహితులు శనివారం ఘనంగా సన్మానించారు. ముత్యాలు ప్రజా సేవే లక్ష్యంగా గత 25 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. ముత్యాలు భవిష్యత్తులో అనేక పదవులు అలంకరించాలని కోరారు.కార్యక్రమంలో బాల్య స్నేహితులు రేపాల రమేష్,మల్ రెడ్డి నాగిరెడ్డి,చాపల నరేందర్,వద్ది రెడ్డి వెంకట్ రెడ్డి,నాగేండ్ల శ్రీనివాస్ రెడ్డి,కుక్కడపు గోవర్ధన్,బిక్షం, సైదయ్య,అబ్దుల్,సైదులు,వెంకట్ రెడ్డి,వెంకటేశ్వర్లు,రషీద్, అంజయ్య,శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృక్ష శాస్త్రంలో పేరూరు వాసి కి డాక్టరేట్

హాలియా,ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి)



మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన పసుల స్వప్న పురుషోత్తం వృక్ష శాస్త్రం విభాగంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జగదీష్ ప్రసాద్ తిబ్రేవాలా యూనివర్సిటీ నుండి డాక్టర్ పట్టాను పొందారు.యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ దినేష్ కుమార్ సింగ్ పర్యవేక్షణలో 'ఏ స్టడీ ఆన్ స్పెషల్ స్పేస్ ఇస్ అవైలబుల్ ఇన్ నేచర్ అండ్ ఇంపాక్ట్ ఆన్ డిక్రీజింగ్ ఎయిర్ పొల్యూషన్స్ ఇన్ తెలంగాణ-స్టేట్ అనే అంశంపై స్వప్న పరిశోధన నిర్వహించారు. డాక్టరేట్ రావడం పట్ల తోటి అధ్యాపకులు అభినందించారు.

# శివాలయానికి సి సీ కెమెరా బహుకరణ.

నాగారం ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి.

నాగారం మండల కేంద్రంలో పసిద్ధ శివాలయానికి మండల కేంద్రానికి చెందిన కత్తుల వెంకన్న 10000 పది వేల విలువ గల సి సి కెమెరాను బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి సమక్షం లో ఆలయ కమిటీ కి అందజేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి దైవ భక్తి నీ అలవర్చుకొని సేవ గుణము కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గుంటకండ్ల సురేష్ రెడ్డి కూరశీ వెంకన్న ముత్యం రెడ్డి ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బలి లింగమల్లు దేవరకొండ మురళి బద్దం వంశీ కన్నెబోయిన అంజయ్య బొబ్బలి సంజీవ తదితరులు పాల్గొన్నారు.



# "కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ రేసులో 'కందుల' ముందంజ

## సామాజిక సమీకరణాలే ప్లస్ పాయింట్!"

## "సొంత వార్డులో గెలిపించి..

## పోటీ చేసిన వార్డులో రికార్డు సృష్టించి..

## కందుల కోటేశ్వరరావు వైస్ చైర్మన్ పీఠం వైపు!"

కోదాడ రూరల్, ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి ):

సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపాలిటీలో జరిగిన 2026 స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించింది. ఈ గెలుపులో కీలక పాత్ర పోషించిన సీనియర్ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు తన సత్తా చాటుకున్నారు. గతంలో తాను ప్రాతినిధ్యం వహించిన 6వ వార్డు రిజర్వేషన్ మార్పులతో ఎస్సీ కేటగిరీకి కేటాయించబడటంతో, పార్టీ ఆదేశానుసారం ఆయన 14వ వార్డు నుండి పోటీ చేశారు. స్థానికేతర ముద్ర వేసేందుకు విపక్షాలు ప్రయత్నించినప్పటికీ, ప్రజలు ఆయనపై నమ్మకంతో 854 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించి అసలైన ప్రజా నాయకుడని నిరూపించారు.గతంలో కందుల కోటేశ్వరరావు 6వ వార్డు కౌన్సిలర్గా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. అయితే ఈసారి ఆ వార్డు ఎస్సీ రిజర్వ్ కావడంతో, పార్టీ ఆదేశాల మేరకు ఆయన 14వ వార్డుకు మారాల్సి వచ్చింది. తాను వార్డు మారినా, 6వ వార్డు ప్రజలతో తనకున్న అనుబంధం చెక్కుచెదరలేదని ఆయన నిరూపించారు. అక్కడ పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి, భారీ మెజారిటీ రావడంలో తెరవెనుక కీలక వ్యూహకర్తగా వ్యవహరించారు. తన పాత వార్డును కూడా కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనంగా నిలిచింది.పార్టీకి వెన్నెముకగా నిబద్ధత గల నాయకత్వం

కందుల కోటేశ్వరరావు కేవలం పదవుల కోసం కాకుండా, కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలో ఉన్న తరుణంలోనూ పార్టీ జెండాను భుజాన మోసి కార్యకర్తలకు అండగా నిలిచారు. గతంలో ఒక సంవత్సరం పాటు మున్సిపాలిటీ వైస్ చైర్మన్గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నమ్మకస్తుడిగా, పార్టీ క్రమశిక్షణ గల సైనికుడిగా ఆయనకు పేరుంది.

## మళ్లీ వైస్ చైర్మన్ పీఠం దక్కేనా?


కోదాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 35 వార్డులకు గానూ ఏకంగా 27 వార్డులను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేసింది. ఇంతటి భారీ విజయంలో కందుల కోటేశ్వరరావుకు మరోసారి వైస్ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఆయనకున్న అనుభవం, నిబద్ధత మరియు ప్రజల్లో ఉన్న ఆదరణను పరిగణనలోకి తీసుకుంటే, పార్టీ నాయకత్వం ఆయనకు తగిన గుర్తింపు ఇస్తుందని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపాలిటీ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించే కందుల కోటేశ్వరరావు లాంటి సీనియర్లకు సముచిత స్థానం కల్పించడం ద్వారా పట్టణాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. కోదాడ పట్టణ రాజకీయాల్లో కందుల కోటేశ్వరరావు సామాజిక వర్గానికి గణనీయమైన ఓటు బ్యాంకు ఉంది. గత ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ఈ సామాజిక వర్గం ఐక్యంగా నిలబడటంలో కోటేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సామాజిక వర్గ పెద్దలను, యువతను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ వైపు నడిపించిన ఆయన సేవలను అధిష్టానం గుర్తించాల్సిన అవసరం ఉందని స్థానిక నాయకులు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే, బలమైన సామాజిక నేపథ్యం మరియు పట్టున్న కోటేశ్వరరావు వంటి నాయకుడికి వైస్ చైర్మన్ పదవి ఇవ్వడం సమంజసమని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మరియు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కందుల సేవలను ఏ విధంగా ఉపయోగించుకుంటారోనన్నది ఇప్పుడు కోదాడ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

## వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను: కందుల





విజయం అనంతరం కందుల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. "తనను నమ్మి, భారీ మెజారిటీతో గెలిపించిన 14వ వార్డు ప్రజలకు పాదాభివందనం చేస్తున్నాను. అలాగే తన సొంత వార్డైన 6వ వార్డులో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రిజర్వేషన్లు మారినా, వార్డులు మారినా మీ అందరి హృదయాల్లో నాకు స్థానం ఉందని ఈ గెలుపు ద్వారా నిరూపించారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మున్సిపాలిటీలో మన వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దుతాను. ఈ విజయం నాది కాదు, అభివృద్ధిని కోరుకున్న కోదాడ ప్రజలది" అని ఆయన ఉద్వేగంగా ప్రకటించారు. తమపై నమ్మకం ఉంచి గెలిపించిన 14వ వార్డు ప్రజలకు, అలాగే తనకు అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి కృతజ్ఞతలు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని" ప్రకటించారు.



# కృష్ణమ్మ ఒడిలో దక్షిణ కాశీగా ఏలేశ్వర మల్లయ్య

**ఏటా ఒక్కసారే లభించే మల్లయ్య అరుదైన దర్శనం**


**ప్రకృతి అందాల నడుమ ఆధ్యాత్మిక యాత్ర**

**మహాశివరాత్రి వేళ జలయాత్రకు ప్రత్యేక లాంచీలు**

**నాగార్జునసాగర్ పోలీసుల పటిష్ట బందోబస్తు ఏర్పాటు**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**





అటు కృష్ణమ్మ గలగలలు ఇటు నల్లమల అడవుల నిశ్శబ్దం వీటి మధ్యలో సాగర్ జలాల మధ్యలో ఒదిగిపోయిన ఆధ్యాత్మిక ఏలేశ్వరం,ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ క్షేత్రం భక్తుల సందడికి సిద్ధమైంది నాగార్జునసాగర్ జలాశయం మధ్యలో వెలసిన ఈ ఆలయాన్ని దర్శించుకునేందుకు తెలంగాణ పర్యాటక శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది, శనివారం నాగార్జునసాగర్ లాంచీ యూనిట్ అధికారులు తెలిపిన వివరాలు



ప్రకారం ఆదివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఏలేశ్వరం మల్లయ్య గట్టు దర్శనాలకు లాంచీ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు,భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శీను నాయక్,పట్టణ ఎస్ఐ ముత్తయ్య పోలీసుల భద్రత ఏర్పాట్లు చేశారు,విజయవిహార్ లాంచీ పాయింట్ వద్ద ప్రత్యేక బందోబస్తు నిర్వహించ నున్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,భక్తులు క్రమశిక్షణతో లాంచీలు ఎక్కేలా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు,ఈ ప్రాంతం,మహాశివరాత్రి వేళ భక్తుల కోలాహలంతో దక్షిణ కాశీ గా మారుతుంది ఏటా శివరాత్రి పర్వదినాన మాత్రమే లభించే ఈ అరుదైన దర్శన భాగ్యం కోసం భక్తులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు,కృష్ణా నదిపై ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఒక కొండ,ఆ కొండపైనే కాత్యాయనీ దేవి మల్లికార్జున స్వామి కొలువై ఉన్నారు,1962కు పూర్వం ఇక్కడ 21 రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతరలు జరిగేవని చరిత్ర చెబుతోంది నేడు సాగర్ జలాశయం మధ్యలో ఉన్న ఈ ఆలయానికి చేరుకోవడమే ఒక అద్భుతం,ఈ యాత్ర శాసనాల సాక్షిగా,కాకతీయ చక్రవర్తుల కాలంలో ఇక్కడ విశేష పూజలు జరిగినట్లు ఆధారాలు ఉన్నట్లు పలువురు చెబుతున్నారు కొండపై ఉన్న మల్లయ్య గట్టు మాత్రం భక్తుల పాలిట చెక్కుచెదరని నమ్మకంగా నిలిచింది,పర్యాటక శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లాంచీల్లో భక్తులు క్రమ పద్ధతిలో వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు నది మధ్యలో ప్రయాణం కాబట్టి భక్తులు తొందరపడకుండా అధికారుల సూచనలు పాటించాలని పోలీసులు కోరుతున్నారు.

# "మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



అద్ద గూడూరు ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) అడ్డగూడూర్ రోడ్డు ప్రమాదంలో అడ్డగూడూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది బోడ చంద్రయ్య పరమపదించడం జరిగింది. గ్రామ పంచాయతీ నుండి సిబ్బంది దహన సంస్కారణల కోసం రూ 10 వేల రూపాయలు సర్పంచ్ పూజారి వనజసైదులు గౌడ్ చేతుల మీదుగా చంద్రయ్య కుటుంబానికి అందజేయడం జరిగింది తదనంతరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి రమేష్ రూ: 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్, పంచాయతీ కార్యదర్శి నరేష్ , వార్డు సభ్యులు గజ్జెల్లి రవి, పయ్యావుల వెన్నెల రమేష్,తుప్పతి జ్యోతిమల్లయ్య,బాలెంల సురేష్,పూలపెల్లి రాజు, గ్రామస్థులు బైరెడ్డి నర్సిరెడ్డి,దాసరి బాలరాజు మారిశెట్టి మల్లేషు , చుక్క యాదగిరి , గూడెపు బాబు , బాల్యంల రమేష్ , మందుల వెంకటేష్ , బోడ పాండు , కొమురెల్లి , నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాగారం శివాలయంలో వైభవంగా పూర్ణాహుతి హోమం

**- రేపు శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి.**

**నాగారం, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి.**

నాగారం మండల కేంద్రంలోని శివాలయంలో శనివారం పూర్ణాహుతి హోమం వైభవంగా నిర్వహించారు. భక్తుల నడుమ వేద పండితుల వేదమంత్రాలతో జరిగిన ఈ హోమంలో గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ ప్రాంగణం భక్తి పారవశంతో నిండిపోయింది. పూర్ణాహుతి కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంగూరి అంజయ్య ఉమా దంపతులు,విగ్రహ దాతలు కజ్జం శివాజీ--జ్యోతి దంపతులు ప్రత్యేకంగా పాల్గొన్నారు.శివాలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బలి లింగమల్లు మమత దంపతులు, అలాగే కమిటీ సభ్యులు బద్దం వంశీకృష్ణా రెడ్డి కీర్తి దంపతులు,కన్నెబోయిన అంజయ్య ఐలమ్మ, మోదుగు జగదీష్ రెడ్డి మాధవి, కొంరెడ్డి వెంకట్ రెడ్డి సంధ్య,చిప్పలపల్లి అంజయ్య ఎల్లమ్మ దంపతులు తదితరులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ



సభ్యులు మాట్లాడుతూ,రేపు జరగనున్న శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నాంపల్లిలో శివరాత్రికి విద్యుత్ కాంతులతో ముస్తాబైన ఆలయాలు

**నాంపల్లి,ఫిబ్రవరి,14(ప్రజాజ్యోతి):**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నాంపల్లి పట్టణ కేంద్రంలో శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి ఆలయాలు రంగురంగుల విద్యుత్ కాంతులతో అద్భుతంగా ముస్తాబయ్యాయి. నేడు ఉదయం సామూహిక రుద్రహోమం, పూర్ణాహుతి మరియు రాత్రి 7 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ లు పెద్దిరెడ్డి అనంతరెడ్డి, కోట రఘునందన్, పూజారులు, కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే సోమవారం ఉదయం స్వామివారికి పూజలు, అర్చనలు తీర్థప్రసాద వితరణ, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, రాత్రి 8గంటలకు స్వామివారి ఊరేగింపు జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాశివరాత్రి ఉత్సవాలను



తిలకించి, స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని తెలిపారు. అర్చకులు చిరివెల్లి రాఘవ శర్మ, ఆలయ పురోహితులు కామనబోయిన పరంధాములు, చే మంత్రోచ్ఛారణలతో నడుమ స్వామివారి ఉత్సవాలు, పూజలు జరుగుతాయని తెలిపారు.



# కొత్త కౌన్సిల్ సమావేశం ఏర్పాట్లు పరిశీలించిన సబ్ కలెక్టర్

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి):**



ఈ నెల 16న, మిర్యాలగూడ మునిసిపల్ నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సమావేశం ఏర్పాట్లను మునిసిపల్ మీటింగ్ హాలులో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ మునిసిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నికను పారదర్శకంగా, పక్కద్బందిగా నిర్వహించాలని ఆయన కోరారు.ఎలాంటి అవాంచనీయసం ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తునిర్వహించాలని ఆదేశించారు. నూతన మునిసిపల్ కౌన్సిల్ సమావేశం సోమవారం ఉదయం 11:00 గంటలకుప్రారం భమవుతుందని, కౌన్సిలర్లు తొలుత ప్రమాణ స్వీకారం చేస్తారని కమీషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ అమిత్ పర్యవేక్షణలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మున్సిపల్ ఎక్స్ ఆఫీషియో సభ్యుడిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పేరు నమోదుచేయి ంచుకున్నారని ఆయన తెలిపారు. దీంతో కౌన్సిల్ సభ్యుల సంఖ్య 49కి పెరిగింది. ఈ కార్యక్రమంలో వేములపల్లి తహసీల్దార్ హేమలత, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ టి.రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ ఎండి. అబ్బాస్, మాస్టర్ ట్రైనర్ బాలు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, టిపిఎస్ కె. అంజయ్య, టీపీబీఓ చరణ్, ఎఇ నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్లు శంకర్, ఎండి. షహబాజ్, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలున్నారు.

# నేడు పుట్టగూడెం ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి.:సర్పంచ్ రాంజీ

రాజాపేట ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి) రాజాపేట మండలం పుట్టగూడెం తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు, మా కుల దేవత మెరమా యాడి పండుగ చాలా ఘనంగా నిర్వహించనున్నట్లు సర్పంచ్ మూడవాత్ రాంజీ నాయక్ చౌహాన్ శనివారం తెలిపారు. రాజపేట మండల వివిధ గ్రామ పంచాయతీ తోటి సర్పంచ్లకు, ఉప సర్పంచ్ లకు ముందు గా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం మా పుట్టగూడెం తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు, మా కుల దేవత మెరమా యాడి పండుగ నాడు గ్రామాన్ని సందర్శించి సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో పాల్గొనగలరని కోరారు.



# మల్లన్న గుడి వద్దకు వెళ్లే దారిలో గుంటలు పూడ్చిన సర్పంచ్

**నూతనకల్, ఫిబ్రవరి14 (ప్రజాజ్యోతి):**



మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో సౌనమ్మ గుడి నుండి మల్లన్న గుడి వద్దకు వెళ్లే మట్టి దారి ఇటీవల గుంతలు ఏర్పడి భక్తులకు ఇబ్బందిగా మారింది. మల్లన్న పండుగ సందర్భంగా గుడికి వచ్చే భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ లు శనివారం వెంటనే స్పందించారు.సర్పంచ్ టక్టర్లతో మట్టిని తొలగించి గుంతలను మట్టితో పూడ్చి, దారిని సరిచేశారు. డోజర్ సహాయంతో పోసిన మట్టిని సమతలంగా మార్చారు. దీంతో పండుగ రోజున భక్తులు సౌకర్యంగా గుడికి చేరుకునేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి. గ్రామ ప్రజలు సర్పంచ్ తక్షణ చర్యను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు

# చల్లూరు శివాలయంలో వార్షికోత్సవ పూజలు



రాజాపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని చల్లూరు లో శ్రీశ్రీశ్రీ శివ శంకర పార్వతి దేవాలయంలో 18 వ వార్షికోత్సవంలో భాగంగా 2వ రోజు శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. నిత్యారాధన, దుర్గాసప్తమి, చండీ హోమము,మంత్రపుష్పము, సామూహిక కుంకుమార్చన రుద్రహోమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు గ్రామ సర్పంచ్ భీమ గాని రూప బాలనరసయ్య దంపతులు ఉపసర్పంచ్ బొంత సుధాకర్ దంపతులు వార్డు సభ్యులు ,భీమగాని కవిత కృష్ణ దంపతులు ,మహేశ్వరం మాధురి సుధాకర్ దంపతులు,బైకని కావ్య కనకయ్య దంపతులు వార్డు సభ్యులు, గణపురం శ్రీకాంత్ ,గంగు రాజిరెడ్డి , బడే రాజు సొల్లేటి కవిత స్వామి మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్ గ్రామస్తులు మునిగడప కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి ,నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

# తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**చిట్యాల ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ భూ సమేత తిరుమలనాద స్వామి వారి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆవిష్కరించి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అవసరం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటశీ వెంకటేశం, ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, ఏర్పుల కుర్రు యాదయ్య, సాగర్ల నాగరాజు నవ్యశ్రీ, ఆనగంటి నరేష్ పూజ మర్రి హరీష్ రెడ్డి, దేవస్థాన డైరెక్టర్లు ఏర్పుల యాదమ్మ నరసింహ, జిల్లా నరసింహ, ఎద్దుల అజిత్ రెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ తెలుసూరి సైదులు, మాజీ ఉపసర్పంచ్ నూతి వెంకటేశం, సత్య శ్రీ గుజ్జర్ యాదగిరి రాస మల్ల జానయ్య భైరవని బిక్షం, బుంగపాట్ల తిమ్మయ్య, శిరస్సు ఇదయ్య పాల్గొన్నారు.



# చెరువుగట్టు శివాలయం లో ప్రారంభించిన శివరాత్రి వేడుకలు

**మునగాల ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి):-**

మునగాల మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతి గంగాధర స్వామి వార్ల కళ్యాణోత్సవ మహాశివరాత్రి పురస్కరించుకొని 14వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభించారు, దేవాలయ చైర్మన్ వాస శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మండల కేంద్రంలో చెరువుగట్టుపై స్వయంభుగా వెలసిన కాకతీయుల కాలం నుండి నేటి వరకు విశేష పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ పార్వతి గంగాధర స్వామి వాళ్ళ కళ్యాణవాసం సందర్భంగా శనివారం ఉదయం గణపతి పూజ, పుణ్య హవాచనం, నవగ్రహ పూజ, కలశ స్థాపన రుద్రాభిషేకం, తో ప్రారంభించామని ఆయన అన్నారు. 15న ఆదివారం ఉదయం 11:30 నిమిషాలకు ఉత్తరాషాడ నక్షత్ర యుక్త వృషభ లగ్న శుభ ముహూర్తమున శ్రీ శ్రీ పార్వతి గంగాధర స్వామి కళ్యాణ మహోత్సవం జరుగునని తెలిపారు, అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వార్ల కృపకు పాత్రులు కాగలరని కోరారు.



# సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలి

**పిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలని పీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.సమాజంలో సింహభాగం ఉన్న బీసీలకు వైస్ చైర్మన్ పదవి కేటాయించేలా చొరవ తీసుకోవాలని టిపిసిసి,జిల్లా కాంగ్రెస్ కమిటీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం శాసన సభలో బిసీ లకు 42శాతం కల్పిస్తూ శాసన సభ తీర్మానం చేసి బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తుచేశారు.కాంగ్రెస్ మేనిఫెస్టో,కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం సామాజిక న్యాయం కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా బిసీ లకు మున్సిపల్ చైర్మన్,వైస్ ఛైర్మన్ పదవుల్లో సముచిత ప్రాధానన్యత కల్పించాలని అన్నారు.

# ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తాం ::--సిపిఐ

**జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్వారి వెంకటేశ్వర్లు**

**మునుగోడు, ఫిబ్రవరి, 14, (ప్రజా జ్యోతి)**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఐ కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్వార్ వెంకటేశ్వర్లు శనివారం సిపిఐ మునుగోడు మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కార్మిక రంగాలను సంక్షోభంలోకి నెట్టేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు వ్యవసాయ రంగంలో సమూల మార్పుల పేరుతో రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు నెట్టుతుందని ఆరోపించారు వరి ధాన్యం పత్తి



పంటలను మార్కెట్లో అమ్మలేని పరిస్థితికి తీసుకొస్తుందని విమర్శించారు ఎరువుల సబ్సిడీలను తగ్గించి రైతులపై ఎనలేని భారం మోపిందని అన్నారు ఆన్లైన్ స్లాట్ బుకింగ్ ల పేరుతో పత్తి రైతులు దళారులను ఆశ్రయించవలసిన పరిస్థితి వచ్చిందని అలాగే యూరియా కొనుగోలు కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని స్లాట్ల బుకింగ్ మాయ మార్కెట్ గా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు రైతులకు పేద ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం పోరాడాలని కోరారు అదేవిధంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజా రామచంద్రం మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలను సిద్ధం చేయాలని కోరారు నిన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి టీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు ఈ సమావేశానికి బి లాలు అధ్యక్షత వహించగా సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య మండల కార్యవర్గ సభ్యులు సర్పంచ్ బండమీది యాదయ్య దుబ్బ వెంకన్న మందుల పాండు మునుగోటి దయాకర్ మాధగోని సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా సాగర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన కలెక్టర్**

**మహాస్తూపంలో బుద్ధ జ్యోతులు వెలిగించిన కలెక్టర్ దంపతులు**

**ఘనంగా సన్మానించిన బుద్ధవనం అధికారులు**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**





అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌ను నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు,ఈ సందర్భంగా సాగర్ చేరుకున్న కలెక్టర్ దంపతులకు సాగర్ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి,విజయ విహార్ మేనేజర్ కిరణ్‌లు సాదరంగా ఆహ్వానించి ఘనంగా స్వాగతం పలికారు,ముందుగా కలెక్టర్ సాగర్ జలాశయంలో లాంచీలో ప్రయాణించి ప్రకృతి అందాలను తిలకించారు, అనంతరం అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రమైన బుద్ధవనాన్ని సందర్శించారు అక్కడ బుద్ధుని పాదాల చెంత పుష్పాంజలి ఘటించారు అనంతరం బుద్ధవనం విశేషాలను వివరిస్తూ రూపొందించిన చిత్రాన్ని వీక్షించారు మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు,కలెక్టర్ పర్యటనలో భాగంగా బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఆర్ట్స్ అండ్ ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్ రావు,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు కలెక్టర్ దంపతులను బుద్ధవనం కండువాలతో సత్కరించి, ప్రోచర్లను అందజేశారు స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణం మరియు బుద్ధవనం యొక్క చారిత్రక ప్రాశస్త్యాన్ని వారికి వివరించారు,

# సాగర్ సందర్శించిన ఎలక్షన్ అబ్జర్వర్

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శనివారం మున్సిపల్ నల్గొండ జిల్లా ఎన్నికల పరిశీలకులు తెలంగాణ రాష్ట్ర విద్యా మండలి పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ జి.రమేష్ కుటుంబ సమేతంగా సందర్శించారు.నాగార్జునసాగర్ లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి పెద్దవూర విద్యాశాఖ అధికారి తరి రాము,ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి,విజయ విహార్ మేనేజర్ కిరణ్ లు ఘనంగా స్వాగతం పలికారు.సాగర్ సందర్శనలో భాగంగా టూరిజం లాంచీలో నాగర్జున కొండ మ్యూజియాన్ని సందర్శించారు.అనంతరం స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల పూర్వ విద్యార్థి కావడంతో తన కుటుంబ సభ్యులకు తాను చదువుకున్న తరగతి గదిని,నివాసమున్న రూమును, భోజనశాలను చూపించి పాత రోజులను గుర్తు చేసుకున్నారు.అనంతరం బుద్ధవనం చేరుకొని బుద్ధ చరితవనం ధ్యానవనం,వ ుహాస్తూపాన్ని సందర్శించారు.వీరికి బుద్ధవనం అధికారులు బుద్ధవనం కండువాలతో, ప్రోచర్లతో సత్కరించారు.వీరికి నాగార్జునసాగర్ డ్యాం,నాగార్జున కొండ మ్యూజియం,బుద్ధవనం విశేషాలను స్థానిక టూరిజం గైడు సత్యనారాయణ వివరించారు వీరితోపాటు టూరిజం పోలీసులు తదితరులు ఉన్నారు.



# జూకంటి శంకర్ బాబు మృతి బాధాకరం

**కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**మునగాల: ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**

మునగాల:మండలపరిధిలోని కృష్ణానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీనాయకులు జూకంటి శంకర్ బాబు మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం కృష్ణానగర్ లో ఏర్పాటు చేసిన దశదిన కార్యక్రమంలో పాల్గొని,వారికుటుంబసభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులుఅర్పించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ, జూకంటి శంకర్ బాబు, బిఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని, నిబద్ధతతో పార్టీకి సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు, ఈకార్యక్రమంలో పార్టీనాయకులు కార్యకర్తలు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బంజారా భవన్ లో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నేడు నిర్వహిస్తున్నట్లు బంజారా నాయకులు తెలిపారు.జిల్లా కేంద్రంలోని బంజారా భవన్ లో నిర్వహించిన లంబాడ సంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. అహింస, సత్యం, ఆయుర్వేద ప్రకృతి వైద్యం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి అందించిన మహనీయులు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు.సేవాలాల్‌ను స్మరించుకుంటూ భోగ్ బండార్ కార్యక్రమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం బంజారా భవన్ కు డీజే సౌండ్ సిస్టమ్ బహుకరించిన ఎబిఎస్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షులు లావుడ్య బాలాజీ నాయక్ ను నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ లూనావత్ పాండు నాయక్, కో కన్వీనర్ లు ధరావత్ వీరన్న నాయక్, గుగులోతు నాగు నాయక్, సభ్యులు ధరావత్ ఛత్రు నాయక్, లావుడ్య బాలాజీ నాయక్, ధరావత్ రెడ్యానాయక్, భూక్యా పూల్ సింగ్ నాయక్, వాంకుడోతు వెంకన్న నాయక్, బాలు నాయక్, భగ్గులాల్ నాయక్, అజయ్ నాయక్, భూక్యా మహేష్ నాయక్, నాయకులు బానోతు పూరియా నాయక్, మోతీలాల్ నాయక్, వస్రం నాయక్, నాగు నాయక్, గుగులోతు వీరన్న నాయక్, రాజేష్ నాయక్,వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 16న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 16న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శరత్ మాక్సి లేజర్ కంటి ఆసుపత్రి వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మహాశివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషిమాత దేవాలయంలో వేంచేసియున్న శ్రీసత్య సాంబశివ స్వామి వారి మహాశివరాత్రి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మాండ్లపల్లి మురళీధర్ తెలిపారు.శనివారం మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా దేవాలయంలో రుద్రహోమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఉదయం 6 గంటల



నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తులే స్వయంగా స్వామి గర్భగుడి లోనికి ప్రవేశించి స్వహస్తాలతో అభిషేకం చేసుకోవచ్చునని తెలిపారు.మధ్యాహ్నం ఒంటి గంటకు సామూహిక శివ అష్టోత్తర నామ పూజ, రుద్ర హోమం, సాయంత్రం 6 గంటలకు శివలింగాకృతిలో దీపోత్సవం, రాత్రి 9 గంటలకు లింగోద్భవ కాల అభిషేకాలు, రాత్రి ఒంటి గంటకు ఎదుర్కొల్లు మహోత్సవం,పార్వతి పరమేశ్వరుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడునని తెలిపారు.మహా శివరాత్రి మరుసటి రోజు సోమవారం ఉదయం 9 గంటలకు మహా పూర్ణాహుతి అన్నాభిషేకం, అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం సెల్ నెంబర్ 8341816141 సంప్రదించవచ్చునని తెలిపారు.



# అవినీతి రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి



## సూర్యాపేట పట్టణాభివృద్ధికి అవిరళ కృషి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):సూర్యాపేట మున్సిపాలిటీని అవినీతి రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు.గతంలో సూర్యాపేట పురపాలక సంఘంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు పునరావృతం కాకుండా నూతన పాలక మండలి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఉద్బోధించారు.నూతనంగా ఎన్నికైన సూర్యాపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు హైదరాబాద్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.సూర్యాపేట మున్సిపాలిటీలోని 48 వార్డులకు గాను 31 స్థానాలలో విజయం సాధించిన కౌన్సిలర్లను మంత్రి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి మీద ఉన్న సూర్యాపేట పట్టణం ఇప్పటి వరకు ఊహించిన మేరకు అభివృద్ధి సాధించలేక పోయిందన్నారు.పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద చూపిన ఆదరణ అనన్య సామాన్యమైనదని,ప్రజలు మనమీద అపారమైన నమ్మకంతో గురుతర బాధ్యత మోపారని వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు పని చేయాలని అన్నారు.జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగా సూర్యాపేట పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.ఎప్పటికప్పుడు పట్టణాభివృద్ధిపై సమీక్షించుకుని ప్రత్యేక ప్రణాళికలు రూపొందించేందుకు కార్యాచరణ పథకాన్ని రూపొందించుకుందామని పేర్కొన్నారు.అందుకు సరిపడా నిధులు తెచ్చి సూర్యాపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వర రావుతో పాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

# ప్రతి ఒక్కరు భక్తి భావాలు కలిగి ఉండాలి



**నూతనకల్.ఫిబ్రవరి14 (ప్రజా జ్యోతి):**

ప్రతి ఒక్కరు భక్తి భావాలు కలిగి ఉండాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంకెపల్లి గ్రామంలో శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో తృతీయ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న ఉత్సవాలకు హాజరై సీతారామాంజనేయ స్వామి రామలింగేశ్వర స్వామి లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి జయకుమార్ దేవాలయ కమిటీ చైర్మన్ చిర్ర విజయ్ కుమార్ గౌడ్ తోనుకునూరి సైదులు గౌడ్ కుంట్ల చంద్రారెడ్డి పసుల అశోక్ యాదవ్ బోల్క సైదులు యాదవ్ తదితరులున్నారు.

# సీసీఐ వారిచే ఈ నెల 20 వరకే పత్తి కొనుగోళ్లు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):సీసీఐ వారిచే ఈ నెల 20 వరకే పత్తి కొనుగోళ్లు జరుగుతాయని జిల్లా మార్కెటింగ్ అధికారి కోటా నాగేశ్వర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కపాస్ కిసాన్ యాప్ నందు రిజిష్టర్ అయినటువంటి రైతులు స్లాట్ బుక్ చేసుకొని ఈ నెల 20వ తేదీ లోపు సీసీఐ వారికి విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు.

# న్యూ మిలీనియం హైస్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించవద్దని న్యూ మిలీనియం హైస్కూల్ కరస్పాండెంట్ బాల్త ధనలక్ష్మీ అన్నారు.శనివారం రాత్రి న్యూ మిలీనియం హైస్కూల్ లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలో పాఠశాల విద్య చాలా ముఖ్యమైందని అన్నారు.విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు.గత సంవత్సరం మాదిరిగానే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి, మంచి మార్కులతో తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ వేడుకలలో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలసుందర్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహిళా సదస్సు

## భక్తి శ్రద్ధలతో సాగిన ఆధ్యాత్మిక ప్రసంగాలు

## ఆధ్యాత్మిక పునర్నిర్మాణమే లక్ష్యం




**నాగార్జునసాగర్,ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**

హిల్ కాలనీలోని పరిశుద్ధ త్రిత్వ లూథరన్ దేవాలయం వేదికగా శనివారం మహిళా సదస్సు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు,ఈ సదస్సుకు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వక్త సిస్టర్ రూత్ జెర్మియా ముఖ్య అతిథిగా విచ్చేసి దైవ సందేశాన్ని అందించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సదస్సులు కేవలం సమావేశాలు కావని అవి విశ్వాసం,ఐక్యత మరియు ఆశల సమ్మేళనమని పేర్కొన్నారు,ఆత్మీయ పునర్నిర్మాణం ద్వారానే సమాజంలో నైతిక విలువలు పెంపొందుతాయని ఆమె వివరించారు,ఉదయం వేద పఠనం, కీర్తనలతో సదస్సు ప్రారంభించారు, సాయంత్రం వేళ ప్రభువు వచ్చు వేళ అనే స్కిట్,మహిళల కోలాట ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి,ఈ కార్యక్రమం సంఘ అధ్యక్షురాలు శ్రీమతి నిర్మలా భూషణం కార్యదర్శి మేరీ ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘ కాపరి పి.రమేష్ బాబు,అడ్మినిస్ట్రేటర్ దేపంగి కోటేశ్వరరావు,ట్రెజరర్ ఏ. జాగవరావు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# ప్రజాపాలనపై విశ్వాసానికి పట్టాభిషేకం

## మున్సిపల్ ఎన్నికల్లో 'హస్తం' క్లీన్ స్వీప్

## ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం

## సంక్షేమ పథకాలే విజయానికి కీలకం - మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ రాజ్యమే

## ప్రజలు ఇచ్చిన ఈ 'మిడ్-టర్మ్ రిపోర్ట్ కార్డ్'తో మా బాధ్యత మరింత పెరిగింది


## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కోదాడ/హైదరాబాద్:**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన అఖండ విజయంపై రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 13, 2026న వెలువడిన ఫలితాలను విశ్లేషిస్తూ, ఇది ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి మరియు సంక్షేమ పాలనకు ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని ఆయన అభివర్ణించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతానికి పైగా పురపాలక సంఘాలను కైవసం చేసుకోవడం చారిత్రాత్మకమని ఆయన పేర్కొన్నారు.

**సంక్షేమ పథకాలు: విజయానికి గెలుపు గుర్రాలు**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జైత్రయాత్రకు సంక్షేమ పథకాలే ప్రధాన కారణమని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీ: తెలంగాణలో కాంగ్రెస్ తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం 'గేమ్ ఛేంజర్'గా మారిందని ఆయన అన్నారు.మహాలక్ష్మి పథకం: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం క్షేత్రస్థాయిలో ఓటర్లపై బలమైన ప్రభావం చూపింది. ఉచిత విద్యుత్ ఒ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని ఫలితాలు నిరూపించాయని చెప్పారు. ప్రభుత్వానికి మిడ్-టర్మ్ అప్రైజల్'గా ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. "ఇది కేవలం ఒక గెలుపు కాదు, మా ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన ప్రోగ్రెస్ రిపోర్ట్. విపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మలేదని ఈ ఫలితాలు తేల్చిచెప్పాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. మరో ఎనిమిదేళ్ల కాంగ్రెస్ పాలన కాయమని మున్సిపల్ గెలుపు ఉత్సాహంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరో ఎనిమిదేళ్ల పాటు అధికారంలో ఉండటం ఖాయమని ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల నుండి మొదలైన ఈ విజయ పరంపర గ్రామ పంచాయతీ ఎన్నికల మీదుగా మున్సిపల్ ఎన్నికల వరకు కొనసాగడం ద్వారా కాంగ్రెస్ పట్టు సుస్థిరమైందని ఆయన విశ్లేషించారు.ముఖ్యంగా సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, సూర్యాపేట వంటి మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో వార్డులను కైవసం చేసుకోవడం విశేషం. కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులకు గాను కాంగ్రెస్ 26 వార్డులను గెలుచుకుని తన ప్రాబల్యాన్ని చాటుకుంది.




"ప్రజలు మాపై ఉంచిన ఈ అచంచలమైన నమ్మకాన్ని కాపాడుకుంటాం. నగరాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారదర్శక పాలనే మా తదుపరి లక్ష్యం. సంక్షేమాన్ని మరింత వేగంగా ప్రజల చెంతకు చేరుస్తాం" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి తన ప్రకటనలో హామీ ఇచ్చారు.

# గెలుపోటములు సమానం.. సేవయే పరమావధి:

## గెలిచిన అభ్యర్థులను సాదరంగా సన్మానించిన 22వ వార్డు నేత

## రాజకీయాల్లో విలువలే ముఖ్యం:

## శాలువాలతో ఘనంగా సత్కారం

## మాజీ కౌన్సిలర్ కోట మధు

**కోదాడ రూరల్,ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి ):**

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజలకు సేవ చేయడమే ముఖ్యం తప్ప పదవులు కాదని కోదాడ మున్సిపాలిటీ 22వ వార్డు నాయకులు, బిఆర్ఎస్ సీనియర్ నేత కోట మధు అన్నారు. గతంలో 22వ వార్డు నుంచి వరుసగా రెండుసార్లు కౌన్సిలర్‌గా గెలుపొందిన కోట మధు ఆయన నూతనంగా ఎన్నికైన ముగ్గురు మున్సిపల్ అభ్యర్థులను శనివారం నాడు కోదాడలో ఆయన గెలిచిన అభ్యర్థులను కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా 5వ వార్డు నుంచి విజయం సాధించిన కందుల చంద్రశేఖర్, 10వ వార్డు నుంచి గెలిచిన మామిడి రామారావు, మరియు 8వ వార్డు విజేత చీమ నరేష్‌లను ఆయన సాదరంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కోట మధు మాట్లాడుతూ.. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి పోరాడతానని, గెలిచిన అభ్యర్థులు వార్డుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు.

**అభివృద్ధికి సహకరిస్తాం:**

ఓటమి తనను కుంగదీయదని, ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ తనపై ఉంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన అభ్యర్థులు పట్టణ సమస్యల పరిష్కారంలో తన సహాయ సహకారాలు కోరితే ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. రెండుసార్లు కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవంతో పట్టణాభివృద్ధికి తన వంతు సూచనలు అందిస్తానని తెలిపారు.

**ప్రజాభిమానమే ఆస్తి:**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ.. కోట మధు ఓడిపోయినా, గెలిచిన వారిని అభినందించడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పలువురు వార్డు ప్రతినిధులు మరియు అభిమానులు పాల్గొని కోట మధు పెద్దమనసును, ఆయన రాజకీయ పరిపక్వతను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పలువురు వార్డు ప్రతినిధులు మరియు అభిమానులు పాల్గొని కోట మధు గారి పెద్దమనసును, ఆయన రాజకీయ పరిపక్వతను కొనియాడారు.



# కల్తీ మద్యంపై అసెంబ్లీ వాడీవేడీ చర్చ

### సంపూర్ణ మద్యనిషేధం పేరుతో ఏరులా పారించిన వైసిపి

### అసెంబ్లీలో మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం

**అమరావతి,**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సభలో ప్రశ్నోత్తరాల్లో కల్తీ మద్యంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు. కల్తీ మద్యంపై ఏపీ అసెంబ్లీలో వాడీవేడిగా చర్చలు జరుగుతున్నాయి. కల్తీ మద్యానికి సంబంధించి 29 కేసులు నమోదు చేశామని తెలిపారు. కల్తీ మద్యం తరలింపునకు ఉపయోగించిన 34 వాహనాలను సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి తీసుకొచ్చిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై 31,081 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ కేసుల్లో రవాణాకు ఎన్‌డీపీఎల్ అక్రమ రవాణాకు ఉపయోగించిన 10,232 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. కల్తీ మద్యం స్కాంపై 13 ల్యాబ్‌లలో సిట్ అధికారులు పరిశీలించిన తర్వాతే విచారణ చేస్తున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఎన్నికల ముందు సంపూర్ణ మద్యనిషేధం అని చెప్పి తర్వాత రేట్లు పెంచారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో మద్యం ధర పెంచారని.. చాలా మంది ఈ ధరలు చెల్లించలేక జంగారెడ్డిగూడెం లాంటి చోట కల్తీ మద్యం తాగి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సరఫరాను నాడు అంతా ఒక మాఫియాలా చేశారని ఆరోపించారు. ములకల చెరువు కల్తీ మద్యం కేసులో వైసీపీ హయాంలో మంత్రులుగా పనిచేసిన వారు కూడా నిందితులుగా ఉన్నారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడ కల్తీ లిక్కర్ సరఫరా జరగకుండా నవోదయం పేరుతో క్యాంపెయిన్ చేస్తున్నామన్నారు. జగన్ హయాంలో దశలవారీ మద్యం నిషేధమని చెప్పి తుంగలో తొక్కిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ కేసులో ముద్దాయిల్లో విజయసాయి రెడ్డి ఒకరిగా ఉన్నారని ప్రస్తావించారు. కింగ్ పిన్, ఆయన వెనుక ఉన్న కింగ్ ఎవరో ఈ కేసులో బయటకు రావాలని చెప్పారు. రూ.3,500 కోట్ల స్కాంలో 360 రోజులయినా బెయిల్ ఇవ్వమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని అన్నారు. కేసుపై సిట్ అధికారులు విచారణ చేస్తున్నారని.. ఈ స్కాంలో రూ.3500 కోట్లు కుంభకోణం జరిగినట్లుగా తెలుస్తోందన్నారు. మద్యం ధర పెంచితే తాగరనే సాకుతో నాణ్యమైన మద్యాన్ని మందుబాబుల నుంచి దూరం చేశారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యాన్ని రూ.99లకే అందిస్తోందని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో తప్పు చేశారని.. నాటి ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన విధానం మంచిది కాదని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

# బుచ్చయ్య తాతా అంటూ లోకేశ్ పలకరింపు

### సీనియర్ ఎమ్మెల్యేతో లోకేశ్ ఆప్యాయ సంభాషణ

**అమరావతి,**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడోరోజు శుక్రవారం లాబీల్లో ఆసక్తికర సంఘటన కనిపించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం రాజమహేంద్రవరం రూరల్ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. బుచ్చయ్య తాత అంటూ ఆప్యాయంగా పలకరించారు. లాబీల్లో బుచ్చయ్య ను ఆలింగనం చేసుకొని సరదాగా కబుర్లు చెప్పుకున్నారు. క్కనే ఉన్న మీడియా ప్రతినిధులకు చూపించి ఆయన కళ్లజోడు గోల్డ్, వాచ్ గోల్డ్, రింగ్ గోల్డ్, ఫోన్ గోల్డ్, పెన్ గోల్డ్ అంటూ ఛలోక్తులు విసిరారు. మనిషి కూడా గోల్డ్ అంటూ కితాబిచ్చారు. కానీ ఆయన వేసుకున్న షర్ట్ మాత్రం పూర్తి స్టైలిష్ షర్ట్ అని చమత్కరించారు.

# భక్తుల వేసే కానుకలు తీసుకోవడమే దేవాదాయ శాఖ పనా..!

### దేవాలయ నిర్మాణాన్ని పట్టించుకోని దేవాదాయ శాఖ

### రాచకొండలో 15 ఏళ్ల క్రితం బయట పడిన భారీ శివలింగం

### ప్రాచీన శివాలయం పునర్ నిర్మాణం చేపట్టిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

### కాంగ్రెస్ ప్రభుత్వంలో ముందుకు కదలని నిర్మాణం

**సంస్థాన్ నారాయణపురం,**





ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి) : రాచకొండ గుట్టల్లో వెలసిన స్వయంభు శంభు లింగేశ్వర స్వామి (భారీ శివలింగం) ఆలయ నిర్మాణం పట్ల ప్రభుత్వానికి, దేవాదాయ శాఖకు పట్టింపు లేకుండా పోయింది. భక్తులు వేసే కానుకలను తీసుకోవడం తప్ప దేవాలయ నిర్మాణం కానీ, భక్తులకు సౌకర్యాలు కల్పించకపోవడం విడ్డూరంగా మారింది. వేలాది మంది భక్తులకు తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్న పట్టింపు లేకుండా పోయింది. గత 15 ఏళ్ల క్రితం రాచకొండ గుట్టల్లో గుప్త నిధుల వేటలో దొరికిన భారీ లింగం బయటపడింది. 12వ శతాబ్దంలో రాచకొండ రాజ్యాన్ని పరిపాలించిన పద్మనాయక రాజులు రాజధాని లో నిర్మించిన అనేక దేవాలయాలు నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. భారీ భూకంపాలు, ఇతర రాజులు జరిపిన దాడులు, గుప్తనిధుల వేటగాళ్ల దాడులలో అనేక దేవాలయాలు కూలిపోయాయి. విగ్రహాలు దొంగిలించబడ్డాయి. భూమిలో కలిసిపోయిన అనేక దేవాలయాలలో ఈ భారీ శివలింగం కూడా ఉండిపోయింది. గుప్త నిధుల వేటగాళ్ల తవ్వకాలలో భూమి లోపల కూ నిక్షిప్తమై ఉన్న ఈ శివలింగం బయటపడి భక్తుల చేత ప్రస్తుతం నిత్య పూజలను అందుకుంటున్నది. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు వచ్చి పూజలు నిర్వహిస్తారు. శివలింగం బయటపడిన నాటి నుంచి నేటి వరకు దేవాదాయ శాఖ అధికారులు అక్కడ భక్తులు వేసే కానుకలను తీసుకువెళ్లడం తప్ప గుడిని నిర్మించాలని ఆలోచన చేయకపోవడం శివ భక్తులను కలచి వేస్తున్నది. భక్తులకు సరైన సౌకర్యాలను కల్పించలేకపోతున్నది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శివలింగం బయటపడిన కొంత దూరంలో ఉన్న ప్రాచీన శివాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టారు. దేవాలయాన్ని పూర్తి చేసి శివలింగాన్ని అక్కడకు చేర్చాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా తమిళనాడు నుంచి శిల్పులను రప్పించి దేవాలయ నిర్మాణాన్ని కొంతమేరకు పూర్తి చేయించారు. కానీ గత రెండేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నాటి నుంచి నేటి వరకు ఆ దేవాలయ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా మారిపోయింది. ఇప్పటికైనా ప్రస్తుతం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆ ప్రాచీన శివాలయాన్ని పునర్నిర్మాణం గావించి భక్తులకు సౌకర్యంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

**రాజప్ప సమితి ఆధ్వర్యంలో..**

రాచకొండ లోని దేవాలయాల పరిరక్షణ కోసం రాజప్ప సమితి ఏర్పడింది. ఆ సమితి ఆధ్వర్యంలో అనేక దేవాలయాలను విగ్రహాలను కొంతమేరకు కాపాడుతూ పూజలు చేయిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం స్వయంకృషితో కొంతమేరకు వసతులను కల్పిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నదానం, సాంస్కృతిక వంటి కార్యక్రమాలను చేపట్టడం చేస్తూ వస్తున్నారు. రాజప్ప కమిటీ సలహాదారుగా కడారు అంజిరెడ్డి, అధ్యక్షుడిగా బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సూరపల్లి వెంకటేశం మరి కొంతమంది సభ్యులుగా ఏర్పడి భక్తులకు సేవలను అందిస్తున్నారు.

# అక్రమ సంబంధం కేసులో లంచం మేసిన పోలీసులు

### ఎసిబి దాడిలో అడ్డంగా దొరికిపోయిన ఖాకీలు

**పార్వతీపురం,**

రంపచోడవరం నియోజకవర్గం గంగవరం పోలీస్ స్టేషన్‌లో అవినీతి బండారం బహిర్గతమైంది. అక్రమ సంబంధానికి సంబంధించిన కేసులో ముద్దాయి నుంచి లంచం డిమాండ్ చేసి.. నగదు స్వీకరిస్తూ గంగవరం ఎస్సై బి.వెంకటేష్, కానిస్టేబుల్ వీరబాబులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఏసీబీ అధికారుల దాడులు పోలీసు వర్గాల్లో గుబులు పుట్టిస్తున్నాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవర డివిజన్లోని గంగవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన అనార్కలి అనే యువతితో దాసరి శివకుమార్ అనే వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అతని మొదటి భార్య గంగవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా ఎస్సై వెంకటేష్ ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సమయంలో కేసు విషయాన్ని సర్దుబాటు చేయాలంటే రూ.20 వేల రూపాయిలు లంచంగా ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేసినట్లు సమాచారం. డబ్బు ఇవ్వకపోతే కేసును కఠినంగా నమోదు చేస్తామని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక నగదు అందేంతవరకు శివకుమార్ సెల్‌ఫోన్‌ను తన వద్దనే ఉంచుకున్నట్లు బాధితుడు తెలిపారు.